

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

18 జూన్ 2025 పేజీలు : 08


తెలుగుదేశం పార్టీ అధిష్టానం మరోసారి నామినేటెడ్ పదవుల పందారానికి సిద్ధమైంది. జిల్లాకు సంబంధించి అత్యంత ముఖ్యమైన నాయకులకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులతో పాటు వివిధ కార్పొరేషన్లకు సంబంధించి అతికీలకమైన డైరెక్టర్ పోస్టులు దక్కనున్నాయి. నెల్లూరు జిల్లాలో అతి కీలకమైన నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పదవులు ఆశిస్తున్న జాబితా చాంతాడంత ఉన్నప్పటికీ మొత్తం పార్టీ అధిష్టానం ఈ జాబితాను వడపోసి కీలక నేతలను ఎంపిక చేసింది. అన్ని సక్రమంగా జరిగితే మరో రెండు రోజుల్లో ఈ జాబితాను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.

- అధికారిక ప్రకటనే ఇక తరువాయి
- నెల్లూరు సిటీ నుంచి రేసులో మామిడాల మధు, కప్పిర రేవతి, సుధా పోటీ
- టీడీపీ సీనియర్ నేత చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డికి సముచిత పదవి
- నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నుంచి మహిళల్లో ఒకరికి పదవి ఖాయం !
- రెండో డైరెక్టర్ కోసం పోటీ..





జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా జలదంకి సుధాకర్

నెల్లూరు ఏఎంసీ చైర్మన్‌గా మనుబోలు శ్రీధర్ రెడ్డి ఖరారు

## నామినేటెడ్ పదవుల పందారానికి రంగం సిద్ధం?

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టీడీపీ నాయకులు జలదంకి సుధాకర్‌కు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా పదవిని ఖరారు చేశారు. ఇక నెల్లూరు ఏఎంసీ చైర్మన్‌గా మనుబోలు శ్రీధర్ రెడ్డి పేరు ఖరారైంది. నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీని నమ్ము కుని నమ్ముకుని దశాబ్దాలుగా పనిచేస్తున్న కోవూరు నియోజకవర్గానికి చెందిన చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డికి అత్యంత కీలకమైన పదవి రాష్ట్రస్థాయిలో ఇవ్వాలని జిల్లా సమన్వయ కమిటీలో తీర్మానించిన సంగతి తెలిసిందే. ఆయన కూడా సమచిత పదవి వచ్చే అవకాశాలు ఉన్నాయి. నెల్లూరు సిటీ నియోజకవర్గం నుంచి మామిడాల మధుతోపాటు కప్పిర కుటుంబం నుంచి ఒకరికి, గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గతంలో పని చేస్తున్న సుధాకు రాష్ట్రస్థాయి పదవి కోసం పోటీ పడుతున్నారు. మంత్రి నారాయణ ఆశీస్సులు కూడా వారికి పుష్కలంగా ఉన్నాయి. రూరల్ నుంచి మహిళల్లో రాష్ట్రస్థాయి డైరెక్టర్ పదవుల్లో టీ.మమతా రెడ్డి పేరు పరిశీలనలో ఉంది. నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్‌కు సంబంధించి ఒక మహిళకు రాష్ట్రస్థాయి డైరెక్టర్ పదవి దాదాపు ఖరారైంది. ఆ పదవి కోసం చాలా మంది ఆశావాహులు 'క్యూ' కట్టారు. మరో పదవి కోసం పోటీ ఉంది. మొత్తానికి రాష్ట్రస్థాయి సంబంధించి పదవుల ప్రకటన అతి కొద్ది రోజుల్లోనే రాష్ట్రస్థాయి కార్పొరేషన్లు జిల్లాలో -మిగతా 8లో

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :**



- ఎర్ర చందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా
- కూంబింగ్లు..గాలింపు చర్యలు ముమ్మరం
- ఠాణాలు, రహస్య మార్గాల్లో పటిష్టమైన నిఘా చర్యలు
- నెల్లూరు రేంజ్ అటవీ క్షేత్రస్థాయి అధికారి ఎస్.మాల్యాద్రి

## అటవీ వనరుల జోలికొస్తే.. ఉపేక్షించేది లేదు

ప్రకృతి వరప్రసాదమైన అటవీ వనరుల జోలికొస్తే ఉపేక్షించేది లేదని నెల్లూరు రేంజ్ అటవీ టెరిటోరియల్ విభాగం అధికారి ఎస్.మాల్యాద్రి హెచ్చరించారు. జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా ఆదేశానుసారం మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రకృతి ప్రసాదించిన అరుదైన ఎర్ర చందనం, మైనింగ్ అక్రమ రవాణా, అడవి జంతువుల సంరక్షణపై ప్రత్యేక నిఘా చర్యలతో సెక్షన్లు, బీట్ల వారిగా అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రధానంగా మైనింగ్ అక్రమ తవ్వకాలు, ఎర్ర చందనం అక్రమరవాణాపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నామని, క్షేత్రస్థాయిలో నిఘా పటిష్టం చేయడం జరిగిందని, అందులో భాగంగానే కూంబింగ్లు.. గాలింపు చర్యలు ముమ్మరం చేస్తున్నామని, ఠాణాలు, రహస్య మార్గాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్క ఎర్ర చందనం చెట్టు నేలకూలడం గానీ, దుంగలు జిల్లా సరిహద్దులు దాటించే ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మైనింగ్ మాఫియా, మిగతా 8






వైజాగ్‌లో ఈనెల 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగ డే కార్యక్రమానికి సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా మంగళవారం సన్నాహక ఏర్పాట్లను మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే పులివర్తి నాని, ఐజీ, పోలీసు అధికారులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. - నెల్లూరు, మేజర్‌న్యూస్ :

# సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలి

- 15 నుంచి 30 రోజులలోపు చెల్లిస్తే సర్చార్జీల విధింపు
- వరుసగా 3 మాసాలు బిల్లులు పెండింగ్లో ఉంటే బిల్‌స్టాప్
- కొత్త సర్వీసుల కోసం మీసేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలి
- నెల్లూరు రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సోమశేఖర్ రెడ్డి



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ యాజమాన్యం జారీ చేసిన ఆదేశాల ప్రకారం నిర్దేశిత గడువు కాలపరిమితి 15 రోజుల్లోపు విద్యుత్ బిల్లు బకాయిలు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని నెల్లూరు రూరల్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆదేపూడి సోమశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక విద్యుత్ భవన్లోని నెల్లూరు రూరల్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ కార్యాలయంలో తనను సంప్రదించిన పలువురు రైతులు, గృహ వినియోగదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. బిల్లు డిమాండ్ నోటీసు అందుకున్న తర్వాత నిర్దేశిత గడువు 15 రోజుల్లోపు బిల్లులు చెల్లించాలని, అలాకాకుండా 15 నుంచి 30 రోజుల్లోపు బిల్లులు చెల్లించిన వినియోగదారులకు సర్ చార్జీల విధింపు ఉంటుందని, అది కూడా మరుసటి నెల బిల్లుల్లో కలిపి చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండా బిల్లు డిమాండ్ నోటీసు అందజేసిన 30 రోజుల తర్వాత కూడా చెల్లించని పక్షంలో సర్వీసు తొలగించబడుతుందన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం తొలగించబడిన విద్యుత్ మీటర్ సర్వీసుదారుడైన వినియోగ దారుడు పెండింగ్ బకాయి చెల్లించేటప్పుడు రీకనెక్షన్ బకాయితో కలిపి చెల్లించిన తర్వాతనే తిరిగి కనెక్షన్ ఇవ్వబడుతుందన్నారు. వరుసగా 3 మాసాలు బిల్లులు చెల్లించకుండా పెండింగ్లో ఉన్నట్లయితే సదరు సర్వీసు తాలూకు బిల్‌స్టాప్ చేయబడుతుందని, తదుపరి 30 రోజుల నోటీసు ఇవ్వబడుతుందన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థ జారీ చేసిన నోటీసులో పేర్కొన్న ప్రకారం నిర్దేశిత 30 రోజుల గడువులోపు పెండింగ్ బిల్లు బకాయిలు చెల్లించని పక్షంలో సదరు సర్వీసు శాశ్వతంగా రద్దు చేయబడుతుందన్నారు. నెల్లూరు రూరల్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆక్వా సాగు చేస్తున్న రైతాంగం సీజన్లో మాత్రమే విద్యుత్‌ను వాడుకుంటూ బిల్లు చెల్లిస్తూ.. మిగిలిన సమయాల్లో ట్రాన్స్ ఫార్మర్లు వినియోగించకుండా నిరుపయోగంగా ఉంచుతున్నారని, ఇలా చేయడం వల్ల సామర్థ్యాన్ని కోల్పోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్యూర్ అవుతున్నాయని, ఫలితంగా విద్యుత్ సంస్థపై ఆర్థిక భారం పడుతుందన్నారు. అలాకాకుండా ట్రాన్స్ ఫార్మర్లు ఉపయోగించని రైతులు తమ సర్వీసులు రద్దు చేసుకుంటున్నట్లు లిఖిత పూర్వకంగా రాసిస్తే.. సదరు సర్వీసులు రద్దుచేసి అవసరమైన రైతాంగానికి ఉపయోగించే అవకాశం ఉంటుందన్నారు. కొత్తగా సర్వీసులు పొందేందుకు మీ సేవ కేంద్రాల్లో.. ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్స్, పొదలకూరు, ముత్తుకూరు, రాపూరు సబ్ డివిజన్లకు చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రభాకర్రావు, సుబ్రహ్మణ్యం, జువ్విగుంట రాము, సురేష్, వినియోగదారులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా ధ్వజారోహణ

### భక్తులకు కోడి ముద్దుల పంపిణీ

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రామతీర్థంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు స్వాగతం పలుకుతూ ఆలయం ముందు ఉన్న ధ్వజానికి కోడి గుడ్డను కట్టి దేవతలకు ఆహ్వానం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను పల్లకి సేవలోంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు. ధ్వజారోహణ కార్యక్రమం అనంతరం.. భక్తులకు కోడి ముద్దలను అందజేశారు. కోడి ముద్దులు తింటే సంతానం కలుగుతుందని, ఆరోగ్యం బాగుపడుతుందని



విశ్వసించే భక్తులు కోడి ముద్దుల కోసం బారులు తీరారు. కార్యక్రమానికి బెజవాడ నరేష్ చంద్రారెడ్డి, ప్రత్యూషమ్మ ఉభయకర్తలుగా వ్యవహరించగా.. టిడిపి ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి నాయకులు ఆవుల వాసు, వంశీకృష్ణ రెడ్డి, చైర్మన్ సురేష్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కిట్ల పంపిణీ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కిట్ల పంపిణీని పూర్తి చేసినట్లు ఎంఈఓ మధుసూదన్ రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒకటి నుండి 10వ తరగతి విద్యార్థులకు 3209 కిట్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో బేసిక్ ప్రైమరీ 24 మోడల్ ప్రైమరీ 7 ఫౌండేషన్ పాఠశాలలు 8 ప్రాథమికోన్నత పాఠశాలలో రెండు ఉన్నత పాఠశాలలో ఆరు ఉన్నాయని, అందులో ఒకటి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు ఈ కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని మూడు ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు నూతనంగా బాధ్యతలు చేపట్టారన్నారు. వింజమూరు బాలుర ఉన్నత పాఠశాలకు నాగలక్ష్మి, గుండుమడగల ఉన్నత పాఠశాలకు కనకారావు, కాటేపల్లి ఉన్నత పాఠశాలకు వెంకటేశ్వర్లు



బాధ్యతలు చేపట్టారన్నా రు. అంతేకాకుండా స్కూల్ అసిస్టెంట్లు 34 మంది మండలం నుండి బదిలీపై వెళ్లగా 31 మంది మన మండలానికి వచ్చారని ఆయన తెలిపారు. అలాగే సెకండ్ గ్రేట్ టీచర్లు 22 మంది ఇతర మండలాలకు వెళ్లగా, 11 మంది మన మండలానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ బదిలీలతో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులున్నట్లు ఆయన తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ నాగేశ్వరరావు మరణం తీరని లోటు

### టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరి చెంచలబాబు యాదవ్



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్ ఓలేటి నాగేశ్వరరావు ఆకస్మిక మరణం పత్రికా రంగానికి తీరని లోటని మాజీ జడ్పీ చైర్మన్, టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరి పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం సీనియర్ జర్నలిస్ట్ ఓలేటి నాగేశ్వరరావు కన్నుమూసిన విషయాన్ని తెలుసుకున్న చెంచలబాబు యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. గత 20 ఏళ్ల కితం తాను జడ్పీ చైర్మన్‌గా పని చేసిన నాటి నుంచే సీనియర్ జర్నలిస్ట్ ఓలేటి నాగేశ్వరరావుతో పరిచయం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ఓలేటి నాగేశ్వరరావు ఆకస్మిక మరణంతో మంచి మిత్రుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఓలేటి నాగేశ్వరరావు పవిత్ర ఆత్మకు శాంతిని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని చెంచలబాబు యాదవ్ ఆకాంక్షించారు.

## స్టీలు మాయంపై హౌసింగ్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయాలి

### బీజేపీ నేత మిడతల రమేష్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు హౌసింగ్ గోడౌన్‌లో స్టీల్ మాయంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. నెల్లూరు వెంకటేశ్వరపురం గోడౌన్ సోమవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఆ గోడౌన్‌లో రికార్డుల ప్రకారం ఉండాల్సిన 22 టన్నుల స్టీలు లేనట్లుగా అధికారులు ధ్రువీకరించారు. హౌసింగ్ అధికారులు గోడౌన్ ఇన్చార్జికి రొటీన్‌గా నోటీస్ ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాలని, హౌసింగ్‌లో మెటీరియల్ మాయమవుతున్నట్లు వరుస కథనాలు వెలువడుతున్నాయి. వందల కోట్లు దుర్వినియోగం జరుగుతోందని, ఇప్పటికే 110 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారన్నారు. తాజాగా స్టీలు మాయమైన ఘటన వెలుగులోకి వచ్చిందని, పేద లబ్ధిదారులకు చెందాల్సిన మెటీరియల్ దుర్వినియోగమవుతోందన్నారు. వెంకటేశ్వర గోడౌన్లో మాయమైన స్టీల్‌పై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని మిడతల రమేష్ డిమాండ్ చేశారు.

## క్యాన్సర్ బాధిత చిన్నారికి అండగా..

## ఏపీ పద్మశాలి యువసేన

### బాధితురాలికి రూ.1.39 లక్షల ఆర్థిక సాయం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అరుదైన క్యాన్సర్‌తో బాధపడుతున్న ఏడేళ్ల చిన్నారి హర్షిణికి ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన అండగా నిలిచింది. ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన జంజనం హర్షిణి (7) గత కొన్ని రోజులుగా అరుదైన క్యాన్సర్‌తో బాధ పడుతోంది. చికిత్సకు సుమారు రూ.18 లక్షలు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో తండ్రి గోపీకృష్ణ ఆర్థిక సాయం కోసం యువసేన సభ్యులను ఆశ్రయించారు. చిన్నారి పరిస్థితి తెలుసుకున్న యువసేన సభ్యులు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా సేకరణ చేపట్టడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలి కుల బాంధవులు అద్భుతంగా స్పందించి కేవలం 10 రోజుల్లోనే లక్షా 3 వేల రూపాయలు సేకరించారు. వాటిని గుంటూరు ప్రగడ కోటయ్య భవన్‌లో పెద్దల సమక్షంలో బాధితులకు అందించారు. దాంతో పాటు పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పద్మశాలి సంఘం వారు విరాళ సేకరణ చేపట్టి రూ.20 వేలు సాయాన్ని అక్కడే అందించారు. చీమకుర్తి పద్మశాలి సేవా సమితి వారు రూ.13 వేలు అందజేశారు. మరికొంత మొత్తాన్ని కన్నా మాస్టారు, గుంటూరు పద్మశాలి సంఘం ప్రతినిధులు అందించారు. దీంతో మొత్తం 1.39 లక్షలను పాప తండ్రికి అందజేశారు. కార్యక్రమా నికి సహకరించిన గుంటూరు నగర పద్మశాలీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పద్మశాలి కులపెద్దలు కన్నా మాస్టారు,, గంజి చిరంజీవి, గుర్రం చీనవీరయ్య, మసనం దామోదరం, సూరేపల్లి ఈశ్వరరావు, కస్తూరి వెంకటేశ్వర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొని అభినందించారు.

# వైయస్సార్‌సీపీ వల్లే సూపర్ సిక్స్ అమలు

## వార్డుమెంబర్‌గా గెలవలేని వ్యక్తులు విమర్శించడం హాస్యాస్పదం - మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** అబద్ధపు వాగ్దానాలతో అధికారం చేపట్టిన చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారంటే అది కేవలం వైఎస్ఆర్‌సీపీ పోరాటాల వల్లనేనని మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ వీరు చలపతి రావు అన్నారు. మండలంలోని నార్త్ రాజుపాలెంలోని ఆయన అతిథి గృహం వద్ద బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 4 తేదీన వెన్ను పోటు దినం కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సీపీ నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. దీనిపై తాము విలేకరుల సమావేశాన్ని నిర్వహిస్తూ అధికార టిడిపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించామన్నారు. దీనికి సమాధానం చెప్పలేని టిడిపి వారు.. వైసీపీ వారి నాలుకలు కోస్తామని బెదిరించటం తగదన్నారు. వార్డు సభ్యులుగా కూడా గెలవలేని వ్యక్తులు ప్రసన్న కుమార్ రెడ్డిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆరుసార్లు కోవూరు నియోజకవర్గంలో విజయం సాధించిన ప్రసన్న కుమార్ రెడ్డి.. మంత్రిగా కూడా చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రజలకు నవరత్నాలను చెప్పి 36 సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కేవలం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం సూపర్ సిక్స్ కింద అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అరకొరగానే అందుతున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా దీపం పథకం కింద ఇస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ సగానికి పైగా అందటం లేదని తెలిపారు. అలాగే తల్లికి వందనం కింద ఇస్తున్న 15 వేలు రూపాయలు కూడా చాలా మందికి ఇంకా అందలేదని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. దీనిపై వైఎస్ఆర్సిపి తరఫున తాము పోరాడుతుంటే దీనికి సమాధానం చెప్పలేని టిడిపి నాయకులు బెదిరింపులకు దిగటం మంచిది కాదన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కేంద్రం ఇసుక మాఫియాకు అడ్డాగా మారిందని గుర్తు చేశారు. కోవూరు నియోజకవర్గంలో చికెన్ వ్యర్థాలు విచ్చలవిడిగా తరలిపోతున్నాయని, అక్రమంగా గ్రావెల్, మట్టి మాఫియా జరుగుతుందని, వీటిని నియంత్రించే విషయంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విఫలమయ్యారని తెలిపారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు వారి బుద్ధి మార్చుకొని నోరు అదుపులో పెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, విడవలూరు, ఇందుకూరుపేట, కొడవలూరు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్లు నరసింహారెడ్డి, అనూప్ కుమార్ రెడ్డి, సతీష్ రెడ్డి, షాహుల్, నవీన్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నాయకులు రాధాకృష్ణా రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జయలక్ష్మి, కోవూరు జెడ్పిటిసి కొమరగిరి శ్రీలత, నాయకులు ఉదయ్ భాస్కర్, శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 38వ డివిజన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం చింతారెడ్డి పాళెం వైసీపీ కార్యాలయంలో 38వ డివిజన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఆనం విజయకుమార్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మన నెల్లూరు రూరల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త, రూరల్ అధికార పార్టీ నాయకుల ఆగడాలకు భయపడి బయటికి రాలేని పరిస్థితుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను నెల్లూరు రూరల్ అధ్యక్షులుగా నియమించిన తరువాత రూరల్ నియోజకవర్గ నా మొదటి సమావేశానికి.. వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో నిజమైన నాయకులు, కార్యకర్తలు ఊహించనంతగా వేలాదిగా కదిలి వచ్చి మొదటి సమావేశాన్ని విజయవంతం చేయడం పట్ల తన గుండె నిబ్బరాన్ని నింపడమే కాకుండా మనోబలాన్ని ఇచ్చారన్నారు. మీ అందరి సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైసీపీకి పూర్వవైభవం తీసుకువచ్చి గ్రౌండ్ లెవల్లో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తని నూతన నాయకులుగా తయారు చేసుకుని కమిటీల్లో నియమించికుని పార్టీ కోసం ఎవరైతే నిజంగా కష్టపడి పనిచేస్తారో వారికే ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇప్పటికే చాలా మంది నెల్లూరు రూరల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతం చేసే దిశగా బాగా కష్టపడుతున్నారని, బలోపేతం దిశగా పని చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలకు తాను 24 గంటలూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం వైసీపీ 38వ డివిజన్ ఇంచార్జ్‌గా అబ్దుల్ హలీమ్‌ని నియమించారు. అలాగే ప్రతి ఒక్క నాయకుడు, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు నగర అధ్యక్షుడు, 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎంప్లాయస్ అండ్ పెన్షనర్స్ విభాగ అధ్యక్షుడు కనకట్ల మోహన్‌రావు ముదిరాజ్, మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, సాంస్కృతిక విభాగ అధ్యక్షురాలు శారద, యువజన విభాగ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, 20వ డివిజన్ మైనారిటీ నాయకులు రసూల్, 38వ డివిజన్ నాయకులు ఖలీల్, బషీరా, ఫరీద్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**TENDER NOTICE**

NELLORE URBAN DEVELOPMENT AUTHORITY,
GOVERNMENT OF ANDHRA PRADESH

Name of work: NUDA - Certain Developmental works to be taken up at Barashaheed dharga in view of Rottela Festival

Estimate Cost: 5.00 Crores (3 Works)

Bid Document Downloading
Start Date: 17-06-2025, Time: 10:30 AM

Bid Document Downloading
End Date: 20-06-2025, Time: 03:30 PM

For more details please see the
e-procurement market place

https://tender.apeprocurement.gov.in/

Sd/- Vice Chairman
Nellore Urban Development Authority, Nellore

# కేంద్ర జల వనరుల శాఖ బృందం పర్యటన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నీటి యాజమాన్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ నిర్వహణ పనితీరును పరిశీలించేందుకు కేంద్ర జల వనరుల శాఖ బృంద సభ్యులు కొల్లి రాంబాబు, ప్రదీప్ కుమార్‌లు గత రెండు రోజులుగా సంగం మండలం మహమ్మాదాపురంలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, నెల్లూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. నగరపాలక సంస్థ పరిధిలో నీటి నిర్వహణ పనులను ఆరో జాతీయ జల పురస్కారానికి ఎంపిక చేయడానికి పరిశీలిస్తున్నట్లు వారు వెల్లడించారు. జలకాలుష్య నివారణ, నీటిని పొదుపు, పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరించడం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తారని వివరించారు. ముఖ్యంగా భూగర్భ జలాల పెంపు కోసం నగరపాలక చేపడుతున్న పనులు అభినందనీయమన్నారు. ఈ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత కేంద్రానికి నివేదిక పంపి, అవార్డు కోసం సిఫారసు చేస్తామన్నారు. బృందం వెంట ఇంజనీరింగ్ విభాగం డిఈ ప్రసాద్, పిఎంయు సాయికృష్ణ ఉన్నారు.

# పుస్తకాల పంపిణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని దుత్తలూరు, వరికుంటపాడు మండలాలకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలకు మంగళవారం కార్యాలయంలో సీడీపీవో సునీత పీపీ-1,2 పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాల్లో ప్రీస్కూల్ చిన్నారుల సంఖ్యను పెం చాలన్నారు. కేంద్రాలను చిన్నారులు ఆకర్షించేలా తీర్చిదిద్దాలన్నారు. విధుల్లో అలసత్వం వహించరాదని, కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు షేక్‌షాను, తేజస్విని, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలుపు నివారణ కీలకం




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వరి సాగులో కలుపు నివారణ కీలకమని వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన విడవలూరులోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వెబ్సైట్లో నుంచి డేటా తీసుకోవడం వలన అన్నదాత సుఖీభవ ఈకేవైసీ చాలా మంది రైతులకు అప్డేట్ కావడం జరిగిందన్నారు. రైతు సోదరులందరూ గమనించి ఒకసారి మీయొక్క ఆధార్‌తో సంబంధిత రైతు సేవ కేంద్రంలో చెక్ చేసుకోవలసినదిగా సూచించడం జరిగిందన్నారు. కేవలం విడవలూరు మండల పరిధిలో 121 రైతులు మాత్రమే పెండింగ్ ఉన్నారని సంబంధిత పెండింగ్ రైతులను వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు సంప్రదించి పూర్తి చేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో విడవలూరు నాయకులు చెముకుల శ్రీనివాసులు, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, రైతు శ్రీనివాసులు రెడ్డి, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త అంకయ్యని పరామర్శించిన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి, ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన 28వ డివిజన్ ప్రధాన కార్యదర్శి కొంచెం అంకయ్యని వారి నివాసంలో పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జరిగిన చేదు సంఘటన నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర అధ్యక్షుడు, 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, 28వ డివిజన్ ఇంచార్జ్ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్‌రావు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ మేధావి విభాగ అధ్యక్షుడు చంద్రమౌళి, 28వ డివిజన్ నాయకులు మల్లి, చంద్ర, రామిరెడ్డి, పిల్లి రామిరెడ్డి, శేషు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు

## మంత్రి ఆనం ఆదేశాలకు పోలీసుల కార్యరూపం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద ఇటీవల వరుస ప్రమాదాల నేపథ్యంలో ప్రమాద నివారణ చర్యల కోసం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టమని ఉత్తర్వులు ఇచ్చారు. వారి ఆదేశానుసారం ఆత్మకూరు పోలీసులు కార్యచరణ చేపట్టా రు. ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద రెండు వైపులా ప్రమాద నివారణ కోసం ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. తన నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారిపై అలాగే మరికొంత ప్రాంతాలలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో ఇలాంటి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయమని మంత్రి ఆనం ఆదేశాలు ఇవ్వడంతో వారి ఆదేశాలను అనుసరిస్తూ ఆత్మకూర్ సీఐ గంగాధర్, ఎస్సైలు జిలాని సాయిప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి తమ సిబ్బందితో కలిసి ఈ బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం ప్రమాదాల నివారణ చర్యల కోసం మంత్రి ఆనం స్పందించి వెంటనే వాటి నివారణ చర్యలకు ఆదేశాలు ఇవ్వడంపై ప్రజలు మంత్రికి, పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.



## మేయర్ ను కలిసిన హార్టికల్చర్ ఏడి

**నెల్లూరు, కార్పోరేషన్,మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ ను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.ఎమ్.వి నరసింహారావు మంగళవారం కార్యాలయం లోని మేయర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ పరిధిలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టనున్న ప్రణాళికలను చర్చించారు.

## ఓలేటి నాగేశ్వరరావు అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ బీదా.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సీనియర్ పాత్రికేయులుగా సుమారు 40 సంవత్సరముల నుంచి పనిచేయుచు అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రెసిడెంట్గా వారు చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ, పోలేటి నాగేశ్వరరావు వ్యక్తిగతంగా నాకు సుమారు 25 సంవత్సరాల నుండి సుపరిచితులని వారి ఆకస్మిక మృతితో మంచి ఆత్మీయున్ని మంచి పాత్రికేయుల మిత్రుని కోల్పోయానని తెలిపారు. గా నాకు ఎంతో అన్నదండలు అందించి కావలి నియోజక వర్గం త్రిసభ్య కమిటీ సభ్యునిగా పనిచేసినప్పటి నుండి రాజకీయాలకు సంబంధించి కష్టసుఖాలను నాతో పంచుకున్న ఆత్మీయుడు పోలిటి నాగేశ్వరావు అని తెలిపారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ అధ్యక్షులుగా పోలేటి నాగేశ్వరరావు విశిష్ట సేవలు అందిస్తున్నారని, అలాగే ఆర్యవైశ్య సామాజిక వర్గం ఐక్యతకు బలోపిత చేయడానికి ఓలేటి నాగేశ్వరావు కృషి చేశారని తెలిపారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి వారు లేని లోటు తీర్చలేమని తెలిపారు పోలేటి నాగేశ్వరావు పవిత్ర ఆత్మకు శాంతి కోరారు. చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తూ తనని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు మృతి విచారకరమని తను తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలు అందించిన వారిని వారు చనిపోవడం కూడా చాలా విచార కరమని వారి కుటుంబ సభ్యులకు తను ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఫీజుల వసూళ్లను అరికట్టాలి



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులను వసూళ్లు చేస్తున్నారని, ప్రభుత్వం అరికట్టాలని అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా డిమాండ్ చేశారు. స్థానిక జర్నలిస్టు భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేటు విద్యాసంస్థలు పుస్తకాలు అధిక ధరలతో విద్యా ర్థులకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. అలాగే ఫీజులను ఆకాశాన్నంటే రీతిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పెంచారని ఆరోపించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అనేక పాఠశాలలలో మరుగుదొడ్ల శుభ్రత లేదని, క్రీడలు ఆడుకునేందుకు తగు మైదానాలను ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. విద్యార్థులకు తగు మౌలిక వసతులను ఆయా విద్యా సంస్థలు ఏర్పాటు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడే విద్యాసంస్థల పై తగు చర్యలు తీసుకోవాలని, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు డ్రైన్ కాలువలను శుభ్రంగా ఉంచండి

### కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు, కార్పోరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైను కాలువల పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 23వ డివిజన్ పడారుపల్లి, పరిసర ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమల నివారణకు ఫాగింగ్, కాలువల్లో మందు పిచికారి వంటి చర్యలను క్రమం తప్పకుండా అన్ని డివిజనుల్లో చేపట్టేలా పర్యవేక్షించాలని సూచించారు. డ్రైను కాలువలలో ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను వేయకుండా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలని, మురుగునీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. డ్రైను కాలువలను ఆక్రమిస్తూ చేపట్టిన ర్యాంపులు, మెట్ల నిర్మాణాలను తొలగించి అవసరమైన చోట సిల్ట్ తొలగింపు పనులను చేపట్టాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని కొన్ని భవనాలకు కొలతలు వేయించి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. రీ సర్వే ద్వారా ఆస్థి పన్నుల సవరణలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని, కొలతలకు, పన్ను డిమాండ్ కు మధ్య వ్యత్యాసం ఉండకూడదని సూచించారు. అనధికారంగా జరుపుతున్న నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలని సూచించారు.
డివిజన్ పరిధిలో అవసరమైన ప్రాంతాల్లో నూతన డ్రైను కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణానికి అంచనాలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని అనధికార నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

## సీనియర్ పాత్రికేయులు ఓలేటి నాగేశ్వరరావు కు జర్నలిస్ట్ క్లబ్ ఘన నివాళులు.





**కావలి మేజర్ న్యూస్:** కావలి సీనియర్ పాత్రికేయులు జర్నలిస్ట్ క్లబ్ వ్యవస్థాపకులలో ముఖ్యులు అయిన ఓలేటి నాగేశ్వరరావు అకాల మరణం పాత్రికేయ రంగానికి జర్నలిస్టులకు తీరని లోటని పలువురు జర్నలిస్టులు తెలిపారు. రైల్వే రోడ్ లోని జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయం నందు మంగళవారం పోలేటి నాగేశ్వరావు చిత్రపటానికి జర్నలిస్టుల సభ్యుల తో పాటు కావలి జర్నలిస్టులు అందరూ కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పాత్రికేరంగంలో గత 40 సంవత్సరాలుగా ఓలేటి నాగేశ్వరరావు పాత్ర ఎనలేదని తెలిపారు పాత్రికేయులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా నేను ఉన్నాను అని ముందుకు వచ్చి ఒక పెద్దన్న పాత్రను పోషించే వారిని తెలిపారు. ఏ జర్నలిస్టుల కైనా సమస్య వచ్చినప్పుడు వారు ఎంతైనా ఎంతటి వారైనా సరే ఎదుర్కొనేందుకు ధైర్యం సాహసాలు కలిగిన వ్యక్తి నాగేశ్వరావు అని తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా ఎన్నో సంచలనమైన వార్తలు అందించిన ఘనత ఆయనకే దక్కిందని వారు తెలిపారు. పాత్రికే రంగంలో జూనియర్స్ ను ఆహ్వానిస్తూ వాళ్ళను ప్రోత్సహిస్తూ, ఎన్నో సూచనలు, సలహాలు ఇస్తూ వాళ్లకి మనోధైర్యాన్ని నింపిన అక్షర యోధుడు పోలేటి నాగేశ్వరావు అని ముక్తకంఠం తో అభిప్రాయం వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తుని ప్రార్థిస్తూ అని కుటుంబ సభ్యులకు దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

# మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించాలి





**నెల్లూరు, మేజర్ న్యూస్:** మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ తెలిపారు. మంగళవారం పోలేరమ్మ చెట్టు వీధి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జ్వరాలతో ఎవరన్న పేషెంట్లు వస్తున్నారా అని డాక్టర్తో మాట్లాడి ఏఎన్ఎంలు వారి పరిధిలో జ్వర పీడితుల రక్తనము నాలను సేకరిస్తున్నారా లేదా అని వాటిని సకాలంలో ల్యాబ్ కు చేరవేసి మలేరియా వ్యాధిని నిర్ధారణ చేసేదానికి ల్యాబ్ టెక్నీషియన్ రక్తనమునాలను చూస్తున్నారా లేదా అని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్, సిబ్బందికి కొన్ని సూచనలు తెలియ చేశారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అనుకుంట సచివాలయం ప్రాంతంలో మలేరియా నివారణ మహోత్సవంలో భాగంగా అక్కడ ప్రజలతో దోమల వలన వచ్చే వ్యాధులను ప్రజలకు తెలియజేసి మలేరియా, డెంగ్యూ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల ను గురించి తెలియజేశారు. . ప్రతి శుక్రవారం ఫ్రైడేని డ్రై డే గా పాటించమని ప్రజలను కోరారు. నీరు ఎక్కువ రోజులు నిల్వ చేసుకోవద్దని అలా నిల్వ చేసుకున్న నీటిలో దోమ గుడ్డు లార్వా ఉంటాయని అందువలన ప్రతి శుక్రవారం ఫ్రైడే లో భాగంగా ప్రజలందరూ భాగస్వాములై నీరు నిల్వ లేకుండా ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకునేటట్టు ప్రతి ఒక్కరూ ఉండాలని దోమ పుట్టకుండా కు ట్టకుండా ఉండేటట్టు చూసుకోవాలని ప్రజలకు తెలియచేశారు. . ఈ కార్యక్రమంలో, యూపీహెచ్ డాక్టర్ , సి ఓ, సచివాలయ ఏఎన్ఎం, ఆశా, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వివాదం ఒకరు మృతి



**నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్):** నెల్లూరు నగర పరిధిలోని శ్రీనివాస్ నగర్ ఒకటో వీధిలో ఉత్తరప్రదేశ్ కు చెందిన జైహింద్ మరియు పరదేశీ లు అద్దెకు నివాసం ఉంటూ పెయింట్ పనులు చేసుకుంటూ జీవనం చేసేవారు. మంగళవారం మద్యం మత్తులో ఉన్న వీరు ఇరువురి మధ్య స్వల్ప వివాదం రావడంతో జైహింద్ అనే పెయింట్ కార్మికుడు సహకార్మికుడు పరదేశి చేతిలో మృతి చెందినట్లు రెండవ నగర పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ నగర సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు.

# శ్రీ రాజరాజేశ్వరి దేవి దేవస్థానంలో యోగాంధ్ర కార్యక్రమం

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్ట లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం నాడు ఉదయం 7 గంటలకు యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా దేవస్థాన సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి యోగ చేయడం వల్ల ఆరోగ్యం (బీపీ,షుగర్ ఇతర ఇతర రోగాల నుంచి ఉపశమనం కలుగుతుందని) అలాగే మనిషి జీవన శైలిలో రోజు టెన్షన్ లతో కూడిన జీవితం గడుపుతున్న ఈ రోజుల్లో యోగా అనేది ప్రతి ఒకరు చేయడం వల్ల వీటి నుంచి శాశ్వత ఉపశమనం కలుగుతుందని అలాగే మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగ దినముగా ప్రతిపాదించారు అని తెలిపారు.ప్రతిరోజు యోగా ద్వారా మన యొక్క జీవనశైలిని ప్రశాంతంగా మార్చుకో కొనవచ్చునని. శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో ప్రతి ఆదివారం ఉదయం 6:30 నుంచి 7:30 వరకు యోగ శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని,ఆసక్తిగల భక్తులు వచ్చి యోగా



కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములు

## అక్రమార్కుల పాలిట వరం గా మారిన ప్రభుత్వ మేత పోరంబోకు భూములు

**సర్వే నెంబరు 67 లో 70 ఎకరాల ప్రభుత్వ భూములు**

**అక్రమార్కుల నుండి భూములను కాపాడి భూమిలేని పేదలకి పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించిన జోరేపల్లి అక్కమాంబాపురం గ్రామస్థులు.**

**రాపూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్న కబ్జా రాయుళ్ళు..కాదేదీ కబ్జాకు అనర్హం అని గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 67 లో ఉన్న సుమారు 70 ఎకరాల ప్రభుత్వ మేత పోరంబోకు భూముల పై అక్రమార్కుల కన్ను పడింది.ఇంకేముంది జెసిబి లతో మొక్కలు తీసి , ట్రాక్టర్ లతో దున్ని చుట్టూ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయడం మొదలు పెట్టేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి రాళ్ళు,కంచె ఏర్పాటు చేస్తున్న గ్రామానికే చెందిన కొందరు వ్యక్తుల నుండి భూములను కాపాడి అర్హులైన భూమిలేని పేదలకి పట్టాలు పంపిణీ చేయాలనీ జోరేపల్లి అక్కమాంబాపురం గ్రామస్థులు తహసీల్దార్ నరసింహన్ కి వినతి పత్రం సమర్పించారు.చూడాలి మరి అధికారులు అక్రమార్కుల భరతం పట్టి భూములను కాపాడతారో లేదా ఒత్తిళ్లకు లొంగి చేతులెతేస్తారో...



# ఖాదర్ బాషా కు ఘన నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు.



**కావలి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ నాయకులు, తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్. ఖాదర్ బాషా సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కావలి ఎమ్మెల్యేకావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాలు మేరకు మంగళవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఖాదర్ బాషా చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ముస్లిం ల అభ్యున్నతికి, పార్టీ కి ఖాదర్ బాషా చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఒక గొప్ప నాయకుడిని తెలుగుదేశం పార్టీ కోల్పోవడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేసారు. అనంతరం కావలి పట్టణంలోని ఇస్లాం పేటలోని ఖాదర్ బాషా ఇంటి వద్ద నుండి ప్రారంభమైన అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, దావులూరి దేవకుమార్, శానం హరి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, రఫి, కిరణ్, రహీం, మస్తాన్, నారాయణ, ఆత్మకూరు నాగలక్ష్మి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ముస్లిం నేతలు పాల్గొన్నారు.

# సి.యడవల్లి, బట్టేపాడుల్లో పొలంపిలుస్తోంది





**ఆత్మకూరు, మేజర్న్యూస్:** ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లి, బట్టేపాడు గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రపరిశీలన కూడా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో రైతులను ద్దేశించి కిషోర్బాబు ప్రసంగిస్తూ ఖరీఫ్2025-26కుగాను ప్రతి గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడిల గురించి ఆయన వివరించి ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం అందిస్తున్న పచ్చిరొట్ట పైర్ల విత్తనాల వివరాలను ఆయన వివరించారు. అన్నదాతసుఖీభవ, పిఎంకిసాన్ పథకం, మట్టినమూనాల సేకరణ గురించి ఆయన వివరించారు. వరినార్లను ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఏయివో కె.పోలయ్య, విఏఏ బి.శ్రీహర్ష, రెండు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పత్రికలు ఓలేటి నాగేశ్వరరావు,ఖాదర్ భాషా కు నివాళులర్పించిన ఆగ్రో చైర్మన్ మాలేపాటి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సుదీర్ఘంగా 40 సంవత్సరములు అవిశ్రాంతిగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పని చేసి ధైర్యం గా వార్తలు ఎటువంటి వార్తలను అయినా ధైర్యంగా నిబ్బరంగా రాయగలిగిన శక్తి సామర్థ్యాలు కలిగిన ఆర్యవైశ్య ప్రముఖులు ఒలేటి నాగేశ్వరరావు చనిపోవడం తనను ఎంతో కలిచివేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు నాలుగుసార్లు దర్గాకు ప్రెసిడెంట్ గా ఉండి పాత్రికేయల వృత్తిలో గతంలో పనిచేసిన వ్యక్తిగా ఉండి ప్రమాదానికి గురై చనిపోవడం కూడా తనను ఎంతో దిగ్భ్రాంతికి గురి వేసిందని తెలిపారు. వారి కుటుంబాలకి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## తల్లికి వందనంతో తల్లుల వదనంలో చిరునవ్వులు



**వింజమూరు మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం క్రింద 15 వేల రూపాయలు అందించి తల్లుల వదనంలో చిరునవ్వులు చిందించారని తెలుగుదేశం మండల మాజీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం లో 2000 రూపాయలు పాఠశాల అభివృద్ధికి మినహాయించి అటు పాఠశాలలను మెరుగుపరిచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు సూపర్ సిక్స్ హామీలులో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు తల్లికి వందనములు 67.27లక్షల మంది విద్యార్థులకు అందజేశారు గత ప్రభుత్వం అమ్మ ఒడి తో 5000 కోట్లు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం పదివేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందన్నారు గత ప్రభుత్వ హయాంలో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేశారని కానీ నేడు ఎంతమంది పిల్లలు అంత మంది పిల్లల తల్లుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందన్నారు ముఖ్యంగా ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీ ఈడబ్ల్యుసి విద్యార్థులు లబ్ధి పొందారు న్నారు కూటమి ప్రభుత్వం అరదర్శకతకు పెద్దపీట వేస్తుందన్నారు అలాగే ఉదయగిరి నియోజకవర్గం లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో సాగుతుందన్నారు ఉదయగిరి నియోజక వర్గంలోని అన్ని మండలాలు పూర్తిస్థాయిలో కాకర్ల సురేష్ హయాంలో అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు.

## సీనియర్ పత్రికేయులు ఓలేటి నాగేశ్వరరావు అకాల మరణం మనోవేదనకు గురిచేసింది మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సీనియర్ పాత్రికేయులు ఆర్యవైశ్యులు బలమైన వ్యక్తిగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ఎన్నో సమస్య ఆత్మకమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ఉన్న ఓలేటి నాగేశ్వరరావు ఆకస్మిక మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని కావలి మాజీ శాసనసభ్యులు వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి రామిరెడ్డి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం రామిరెడ్డి మాట్లాడుతూ, తను రాజకీయాల్లో ఉన్నంతకాలం ఎన్నో మంచి సూచనలు సలహాలు చేసే వారిని అలాగే నీతి, నిజాయితీకి మారుపేరుగా ఉండేవారని, ఎంతటి వారైనా సరే, జర్నలిస్టులకు సమస్య వస్తే నేను న్నాను అని ఆసరాగా నిలిచేవారని, ఆ సమస్యను ఎంత దూరం అయినా నిలబడి జర్నలిస్టుల లకు అండగా నిలబడే వారని తెలిపారు. అలాగే ఎన్నో సంచలనమైన వార్తలు అందించిన ఘనత కూడా వారిదేనని తెలిపారు. పాత్రికేయ రంగంలో సుదీర్ఘంగా పనిచేసిన వ్యక్తి ఓ లేటి నాగేశ్వరరావు చనిపోవడం చాలా బాధాకరమని అలాగే వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పానగల్ గంగమ్మకు సారే సమర్పణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పానగల్ జాతరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున సారే సమర్పించారు. ఈ కార్యక్రమంల బొజ్జల బృందమ్మ. మాజీ మార్కెటింగ్ చైర్మన్ చెంచయ్య నాయుడు. పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్‌కుమార్. తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్. సత్ర వాడ ప్రవీణ్. 30 వార్డు ఇన్చార్జి దేవి మోహన్. 28వ వార్డు ఇంచార్జ్ భాస్కర్ గౌడ్. యువత అధ్యక్షులు హేమంత్‌కుమార్. 33వ ఇంచార్జ్ ఆర్ముగం. 32వ ఇంచార్జ పోలూరు శ్రీనివాస్ రెడ్డి. జయకృష్ణ చంద్రమ్మ వంకాయల సిద్దులయ్య. గంగలపూడి హరి ఖాదర్ బాషా. ప్రవీణ్. లక్ష్మీనారాయణ. బత్తిరెడ్డి. దేవస్థానం సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.



## హేమాక్షి రాయల్‌కు ఘన సన్మానం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులుగా ఎన్నికైన వికృత మాల మాజీ సర్పంచ్ హేమాక్షి రాయల్‌ను ఏర్పేడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. వారు గజ పూలమాలు వేసి దుస్సాలవతో ఘనంగా సన్మానించిన వికృత మాల, మునగలపాలెం, చెల్లూరు గ్రామలు నాయకులు కడియం మనీ, చందు గౌడ్, దాము విజయ్, నవీన్, నరేష్, కృష్ణ తదితరులు కలిసి కేక్ కట్ చేసి హేమాక్షి రాయలను ఘనంగా సన్మానించారు. హేమాక్షి రాయల్ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు మండలంలో తెలుగు యువతకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని, మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు.



## సాధారణ సర్వసభ్య సమావేశం

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ వెంకటరమణమ్మ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు ప్రజాప్రతినిధులు మండలంలో నెలకొని ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ గోపీనాథ్, జడ్పిటిసి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు, కుమారస్వామి రెడ్డి, చంగయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరుకు చెందిన డాక్టర్ బండి శ్యాం సుందర్ రావు(మయూరి శ్యామ్ యాదవ్)ను నియమించారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్ రాష్ట్ర నేతలు రాయి రమణయ్య, డాక్టరు గుండాల సురేంద్ర, రజిని, పద్మమ్మ, బీసీ నాయకులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ కోరారు. మంగళ వారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏపీ మెడికల్ శానిటేషన్ కాంట్రాక్ట్ యూనియన్ కార్మికుల పార్టీ శాఖ మహా సభ జరిగింది. సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం అని తెలిపారు. ఏపీ మెడికల్ శానిటేషన్ కాంట్రాక్ట్ యూనియన్ కార్మికుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా చెంగమ్మ, సహాయ కార్యదర్శిగా సెల్విలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయ, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు తలారి మస్తానయ్య పాల్గొన్నారు.



# మహిళపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదు : డీఎస్పీ

**మారుమూల గ్రామాలలోని ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తాం**

**నిందితులను అరెస్టు చేసిన పోలీసులు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పరిధిలో మహిళపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసినట్టు డిఎస్పి పార్థసారథి తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయం నందు నారాయణపురం గ్రామంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన పై కుప్పం డీఎస్పీ పార్థసారథి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం మండలం నారాయణ పురం గ్రామంలో శిరీష అను మహిళ పై కొంతమంది దాడి చేసిన ఘటన సామాజిక మాధ్యమాల ద్వారా తెలిసిందన్నారు. వెంటనే స్పందించిన పోలీసు సిబ్బంది బాధితురాలికి రక్షణ కల్పించడం జరిగిందన్నారు. అయితే శిరీష దంపతులు గ్రామంలో కొంతమంది వద్ద అప్పు తీసుకుని సకాలంలో చెల్లించలేదని, ఈ క్రమంలో రుణదాత మునెప్ప, తన కుటుంబ సభ్యులు రాజా, వెంకటమ్మ, జగదీశ్వరి అనే నలుగురు మహిళలు తన కొడుకు ముందే చెట్టుకు కట్టివేసి, దాడి చేసినట్టు తెలిపారు. ఈ విషయమై బాధితురాలి నుండి ఫిర్యాదు తీసుకుని, నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు పంపినట్టు తెలిపారు. ఈ ఘటన కేవలం చట్టాలపై అవగాహన రాహిత్యంతో, రెండు కుటుంబాల మధ్య జరిగిన నగదు లావాదేవీలకు సంబంధించి జరిగిందన్నారు. ఇందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామన్నారు. అలాగే మారుమూల గ్రామాలలోని ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.



## వెన్నుపోటుకు పర్యాయపదం నువ్వే జగన్

**గూడూరు, మేజర్‌న్యూస్:** వైసిపి నాయకులు రాష్ట్రంలో అరాచకాలకు పర్యాయ పదంగా ఉంటే తెలుగుదేశం ప్రభుత్వంపై అప్రస్తుత ఆరోపణలతో పుస్తకాలు విడుదల చేయడం సిగ్గు చేటని పట్టణ పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం వైసిపి వెన్నుపోటు పుస్తకావిష్కరణపై పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ వెన్నుపోటుకు అసలు నిదర్శనం మీ పార్టీ అధినేత అని విమర్శించారు. బాబాయ్ గొడ్డలి పోటుతో మొదలు పెట్టి మీరు అమ్మ చెల్లికి ఆస్థిలో వాటా, రాజకీయంగా పదవులు ఇవ్వాల్సి వస్తుందని చెల్లికి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. మీ నాయకుడు మీరా వెన్ను పోటు గురించి మాట్లాడేది అని అన్నారు. మీరు అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని ఈ రోజు మా నాయకుడు ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి 15 వేలు ఇచ్చిన ఘనత మా నాయకుడుదన్నారు. సంవత్సరంలోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. ఈ పమావేశంలో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లురాజు, భాస్కర్‌రెడ్డి, అమర్, ఇజ్రాయేల్ కుమార్, అబ్దుల్ రహీం, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్‌కు ప్రవీణ్ శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సోమవారం తిరుపతి జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన శశిధర్ కు తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శశిధర్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారునికి అలాగే క్రీడా సంఘానికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.శ్రీధర్, కోశాధికారి సాయికుమార్, ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డప్ప,శాప్ కోచ్‌లు మాలిని, ఆది, ప్రేమ్, గోపి, హరి, హిందూజ తదితరులు పాల్గొన్నారు.





## రసాభసగా మున్సిపల్ మీటింగ్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మునిసిపల్ బడ్జెట్ సమావేశం రసాభాసగా మారింది. వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదాలు, వివాదాలు చోటుచేసుకున్నాయి. నాయుడుపేట మున్సిపల్ సమావేశం రసాభాసగా మారింది. ప్రజల సమస్యలు పక్కనపెట్టి వారికి రావాల్సిన కాంట్రాక్టు బిల్లుల విషయంలో వాదోపవాదనలు జరిగాయి. గత ప్రభుత్వంలో చేసిన వర్కులకు బిల్లులు చెల్లించాలని కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేశారు. వైస్ ఛైర్మన్లు వెంకట కృష్ణారెడ్డి, షేక్ రఫీ మధ్య వాగ్వాదం జరిగింది. కమిషనర్, ఛైర్పర్సన్ చొరవతో గొడవ సద్దుమణిగింది. అనంతరం మున్సిపల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు ప్రజాప్రతిని ప్రజలు పాల్గొన్నారు.

## కంభం రామలింగం పిళ్ళై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బీవీ.పాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను కంభం రామలింగం పిళ్ళై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల కింద భాగంలో 2 లక్షల రూపాయలతో టైల్స్ ను వేసి అభివృద్ధి చేశారు. ఈ కార్యక్రమం బిఎల్‌బి ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఆర్.భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు అంతేకాకుండా పాఠశాలలో చదువుతున్న 130 మంది విద్యార్థులకు 1లక్ష 60 వేల రూపాయల విలువగల దుప్పట్లను కూడా వితరణ చేశారు. దీంతో బీవీ పాలెం గ్రామ సర్పంచ్ ప్రకాష్ కంభం రామలింగం పిళ్ళై ఫౌండేషన్ వారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో పూడి వైఎస్ఆర్సిపి వైస్ సర్పంచ్ అనిల్, బి వి పాలెం వైస్ సర్పంచ్ రఫీ, కుమార్, రాజేంద్ర, సైన్‌షా, అబూబక్కర్, అజిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# జగన్ అంటే నమ్మకం.. బాబు అంటే మోసం : వైసీపీ నేతలు

## ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్న కూటమి ప్రభుత్వం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సూపర్‌సిక్స్ అని, ఇతరత్రా అనేక హామీలను ఎన్నికలసమయంలో ఇచ్చిన కూటమినేతలు అధికారం పొందాక వాటిని అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆత్మకూరుకు చెందిన వైసిపి నాయకులు విమర్శించారు. మంగళవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రసంగించారు. తొలుత వారు జగన్‌అంటే నమ్మకం, బాబు అంటే మోసం అనే పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్‌చిల్లూరు ఆదిశేషయ్య ప్రసంగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలుచేశామంటూ ప్రకటనలు చేస్తున్న కూటమి నాయకులు తమ అవసరాలను తీర్చుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. తల్లికివందనం పథకంలో ఒక్కో విద్యార్థి నగదునుండి 2వేలు కట్‌చేస్తున్నారని, ఈపథకంలో ఒక్కో ఆధార్‌కార్డుతో అనేక పేర్లు ఉంటూ పలు అవకతవకలు చోటుచేసుకున్నాయన్నారు. 50 ఏళ్ళకే పెన్షన్, మహిళలకు ఆర్థికసాయం, ఉచిత బస్‌సౌకర్యం తదితరాలను అమలుచేయలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలు అంటూ హామీఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుచేశారని, విద్యావ్యవస్థలో ఆయన మార్పులు తేగా దేశ,విదేశాల్లో పేరు ప్రఖ్యాతులు లభించాయన్నారు. విద్య, వైద్యం,ఆరోగ్యం అంశాల్లో ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి మెరుగైన సేవలందించారన్నారు. అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని, రాముడిపాలనపోయి రాక్షస పాలన వచ్చిందని ప్రజలు



వ్యాఖ్యానిస్తున్నారని, తగిన సమయంలో ప్రజలు కూటమినేతలకు తగిన బుద్ధిచెబుతారని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ప్రసంగిస్తూ అనేకానేక హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు పాలనలో వైఫల్యం చెందారని విమర్శించారు. తమ అధినేత జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సాగుతున్న పాలనావైఫల్యాలను గుర్తించి ప్రజలకు ఈప్రభుత్వం మోసం చేసిందంటూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారన్నారు. జగన్ నమ్మకం, బాబుమోసం అనే పుస్తకాన్ని రూపొందించగా వాటిని ఆవిష్కరించి ప్రజలకు వివరాలు అందజేయనున్నామని ఆయన పేర్కొన్నారు. కూటమి ఇచ్చిన హామీలు అమలుచేయని విషయమై ప్రజలు బాగా గమనిస్తున్నారన్నారు. ఆత్మకూరు చెరువు క్రింద ఎడగారుపంట సాగు చేసే తరుణంలో చెరువులో నీరులేకుండా చేశారని, చెరువులో మట్టిని పలువురు యధేచ్ఛగా తోలుకుంటుండగా అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు చెరువులో మట్టి తరలింపును నిరోధించి చెరువుకు నీరు వచ్చేలా, పంటలకు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర వైసిపి మున్సిపల్ విభాగం ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి,వైసిపి మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు కల్పనారెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడుగా బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, పట్టణ మున్సిపల్ విభాగం అధ్యక్షుడు చెరుకూరు కామాక్షయ్య నాయుడు (కౌన్సిలర్), బోయళ్ళ చిరువెళ్ళ సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్‌బాషా, కొప్పోలు వెంకటేశ్వర్లు, ముతీవూర్, కలామ్, ముజీబుల్లా, నియోజకవర్గ వైసిపి క్రిస్టియన్‌మైనారిటీ విభాగం అధ్యక్షుడు నందవరం ప్రతాప్, పట్టణ వైసిపి వాలెంటరీ విభాగం ప్రధానకార్యదర్శి హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ 'ఓలేటి' మృతి అత్యంత బాధాకరం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కావలికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ దినపత్రిక ఆర్‌సి ఇన్‌చార్జ్, ఏపియుడబ్ల్యుజె జిల్లా గౌరవాధ్యక్షుడు ఓలేటి నాగేశ్వరరావు ఆకస్మిక మృతి అత్యంత బాధాకరమని సీనియర్ జర్నలిస్ట్, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలాపాటు జర్నలిస్ట్‌గా, యూనియన్ నాయకుడుగా తనతో ప్రయాణం సాగించిన నాగేశ్వరరావు మృతి జిల్లా జర్నలిస్ట్ రంగానికి తీరనిలోటు అని, వివాద రహితుడు, సౌమ్యుడు అని వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. నాగేశ్వరరావు మృతికి అత్యంత బాధాతప్త హృదయంతో సంతాపం తెలియజేస్తూ ఆ కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. అత్యంత విలువలు కలిగిన జర్నలిస్ట్‌గా 40 ఏళ్ల సమాజానికి సేవలందించారని, పోరాట పటిమ గల నాయకుడుగా ఆయన జర్నలిస్టుల సంక్షేమానికి తమవంతుగా సేవలందించారని



వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.

# శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని పలు శ్మశాన వాటికల్లో ప్రజల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని సిపిఎం, ఆవాజ్ నాయకులు కోరారు. వారు మంగళవారం స్థానిక మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్‌కు ఒక వినతి పత్రం అందజేసి అవసరాలను వివరించారు. పట్టణంలోని హిందూ శ్మశాన వాటిక, మిరియాలకట్ట, ముస్లిం శ్మశాన వాటిక, వందూరుగుంటలోని క్రైస్తవ సమాధులతోట శ్మశాన వాటిల్లో జంగిల్ క్లియరెన్స్ చేయాలని, రోడ్లు నిర్మించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. బొగ్గేరుగట్టున ఉన్న శ్మశాన వాటిక స్థలం అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, ఆవాజ్ నాయకుడు యస్థాని, సిపిఎం, అనుబంధ నాయకులు శ్రీహరి, నాగయ్య, జిలాని, లక్ష్మమ్మ, శేషయ్య, హిందూ, ముస్లిం, క్రిస్టియన్ జనాలు పాల్గొన్నారు.

# తహసిల్దారును సన్మానించిన టిడిపి రాష్ట్రనేత పులిమి



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు తహసిల్దారుగా ఇటీవల నూతనం గా భాధ్యతలు స్వీకరించిన పి.పద్మజాకుమారిని మంగళవారం రాష్ట్ర తెలుగు మహిళ మాజీ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆత్మకూరు తహసిల్దారుగా నియమితులు కావడం సంతోషదాయకమని, ప్రత్యేక శ్రద్ధతో రెవెన్యూ, ఇతర ప్రజాసమస్యలు పరిష్కరించాలని కోరారు. విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు పట్టణ తెలుగు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దారును సన్మానించిన టిడిపి నేత కరేటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు తహసిల్దారుగా ఇటీవల నూతనంగా భాధ్యతలు స్వీకరించిన పి.పద్మజాకుమారిని మంగళవారం బి.చిరువెళ్ళ మాజీ సర్పంచ్, తెలుగుదేశం నాయకుడు కరేటి హజరత్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆత్మకూరు తహసిల్దారుగా నియమితులు కావడం సంతోషదాయకమని, ప్రత్యేక శ్రద్ధతో రెవెన్యూ, ఇతర ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని కరేటి పేర్కొన్నారు. కార్యక్రమంలో పడకండ్ల టిడిపి నాయకుడు బడికాల హరిప్రసాద్ పాల్గొన్నారు.


# తహసిల్దారును సన్మానించిన టిడిపి నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల నూతనంగా తహసిల్దారుగా భాధ్యతలు స్వీకరించిన పి.పద్మజాకుమారిని మంగళవారం తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్ నుండి బదిలీపై వచ్చిన తహసిల్దారు పద్మజకుమారిని మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి తదితరులు శాలువాలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి ఆమెకు అభినందనలు తెలిపారు. ఆత్మకూరు మండలంలో రైతులకు సంబంధించి అనేక సమస్యలున్నాయని, వాటిని పరిశీలించి వేగవంతంగా పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని వారు హామీ ఇచ్చారు. వారికి తహసిల్దారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర నాయకుడు దావా పెంచలరావు, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి నాయకులు చెరుకూరు తిరుపతినాయుడు, పచ్చా వెంగయ్యానాయుడు, చల్లా మాల్యాద్రి, చెవుల వెంకటేశ్వర్లు, ఇళ్ళ మాధవ, దివానపు నరసింహారావు, చింతల నరేష్, ఇల్లా మల్లికార్జున, ధర్మయ్య పాల్గొన్నారు.

## ప్రమాద మృతుల కుటుంబానికి

# రూ.25 వేల కంచి సాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సమీపంలో గతవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబానికి నిత్యాన్నదాత, శ్రీ సాంబశివా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి 25 వేల రూపాయల ఆర్థికసాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ ప్రమాదంలో అదేరోజు ఇద్దరు మృతిచెందగా ఆ కుటుంబాలకు కూడా 25వేల వంతున 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి తన మానవీయ దాతృత్వాన్ని చాటుకున్న విషయం విధితమే.. ఇటీవల ఆత్మకూరు సమీపంలో నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో పుల్లారెడ్డి, అజీమా అనేవారు మృతి చెందడం, మరో 9 మందికి గాయాలు కావడం తెల్సిందే. వెంకట్రావుపల్లిలోని మృతుల ఇళ్ళవద్దకు వెళ్ళిన పరమేశ్వరరెడ్డి ఆ కుటుంబసభ్యులకు 25వేల రూపాయలవంతున సాయమందించారు. మరో మహిళ కూడా ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందడంతో ఆ కుటుంబానికి కూడా ఆర్థిక సాయమందించారు. ఆయా కుటుంబాలను పరమేశ్వరరెడ్డి ఓదార్చారు. వారు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే దానగుణం కలిగి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పరమేశ్వరరెడ్డి దైవ కృపతో మరింతగా తమలాంటి పేదలను ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డి, ట్రస్ట్ ప్రతినిధి మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరుగా నమోదుకు అర్హులందరికీ అవగాహన కల్పించండి

## ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్




**నెల్లూరు,కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం సూచనల మేరకు నగర నియోజకవర్గం - 117 పరిధిలో అర్హులందరికీ ఓటర్ నమోదుపై అవగాహన కల్పించి, ఓటరు నమోదు నిరంతర ప్రక్రియను సద్వినియోగం చేసుకునేలా పర్యవేక్షించాలని నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వివిధ అంశాలపై తగిన చర్యలు తీసుకోవడానికి సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు. నూతన ఓటర్ల నమోదు కోసం నియోజకవర్గ పరిధిలోని డిగ్రీ స్థాయి కళాశాలల్లో ఓటరుగా అర్హులైన విద్యార్థులందరికీ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, 117- నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ షఫీ మాలిక్, నెల్లూరు అర్బన్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్ రావు, నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం సూపర్ ఇంటెండెంట్ పద్మావతి, చక్రపాణి పాల్గొన్నారు.

# ఘనంగా గురువాయురప్పన్ మహావిష్ణు అంకురార్పణ





**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్ :** నెల్లూరు వేదయపాలెం అయ్యప్ప గుడిలో వేంచేసి ఉన్న శ్రీ గురువాయూర్ మహావిష్ణు స్వామి వారికి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం శ్రీ మహాలక్ష్మి శ్రీ గోదా సమేత గురువాయురప్ప మహావిష్ణు స్వామి వారికి అష్టోత్తర శత కళశ అభిషేకం నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ఆస్థాన స్థానాచార్యులు కొమాండూరు ఇళయవల్లి స్థల శాయి స్వామి వారి ఆధ్వర్యంలో జరిగిన అష్టోత్తర శత కలశాభిషేకానికి కార్యక్రమానికి భారత 13వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉషమ్మ దంపతులు మరియు బొందల నరసింహారెడ్డి విజయలక్ష్మి దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. సాయంత్రం అంకురార్పణ యాగశాల ప్రవేశం దీక్ష ధారణ కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కె శ్రీనివాస్ రాధమ్మ దంపతులు సింగంపల్లి నిఖిలేష్ కుమార్ దివ్యభవాని దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గూడల శేషగిరిరావు ,కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, పిటి జగన్నాథం, కేజీ శంకరన్ పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం... విద్యార్థులకు ఓ వరం



### నెల్లూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ

### సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, నారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం

### నెల్లూరు 16వ డివిజన్లో అంబరాన్నంటిన సంబరాలు

**నెల్లూరు అర్బన్/క్రైమ్ (మేజర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తల్లికి వందనం అనే పథకం విద్యార్థులకు ఓ గొప్ప వరమని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ తెలిపారు. తల్లికి వందనం పథకం అమలు పట్ల నెల్లూరులోని 16వ డివిజన్ గుర్రాలమడుగు సంఘంలో మంగళవారం టిడిపి కార్యకర్తలు నాయకులతో ఆమె సంబరాలు చేసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు.. మంత్రులు లోకేష్, నారాయణ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. థాంక్యూ సీఎం సార్ అంటూ ప్రకార్డుల చేత పట్టి ప్రదర్శించారు. స్థానిక టిడిపి శ్రేణులు, తల్లిదండ్రులతో కలిసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో, చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వదనం నిధులు అందించారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తుందని అన్నారు. ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం అందటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకి ఆజన్మాంతం రుణపడి ఉంటామంటూ మహిళామణులు ప్రతిజ్ఞలు చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతోందన్నారు. సంక్షేమం , అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని కొనియాడారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు పడటంతో తల్లులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పాలాభిషేకాలతో కృతజ్ఞతలు చెబుతున్నారని కొనియాడారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి తల్లికి వందనం డబ్బులు పడుతాయన్నారు. ఇందుకోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలియజేశారు. డబ్బులు పడని వారు సమీపంలోని సచివాలయంలో సంప్రదించాలని సూచించారు. కారణం తెలుసుకుని ధ్రువీకరణ పత్రాలు ఇస్తే తల్లికి వందనం ద్వారా డబ్బులు అందుతాయని తాళ్లపాక అనురాధ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయి, యువత నాయకులు క్రాంతి ,బూత్ కన్వీనర్లు బిఎల్ఎలు మహిళా టీం టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ వనరుల జోలికొస్తే.. ఉపేక్షించేది లేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎర్రచందనం స్మగ్లరు, వేటగాళ్ల ఆటలు కట్టిందుకు అవసరమైన అన్ని రకాలుగా యాక్షన్ ప్లానలతో కార్యాచరణ అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారులు మార్గదర్శక ఆదేశాలు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది సమన్వయంతో ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. వేటగాళ్ళు మైనింగ్ మాఫియా, ఎర్ర చందనం స్మగ్లర్ల ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ లక్షలాది రూపాయల విలువ చేసే దుంగలు, క్వార్ట్ వాహనాలతోపాటు నింతులను అదుపులోకి తీసుకోవడంలో విశేష కృషి చేస్తున్న డిప్యూటీ రేంజ్ స్థాయి అధికారులతోపాటు సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, సిబ్బంకి పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఇదే తరహా ఉత్సాహంతో అటవీ సంపదను అక్రమార్కుల బారి నుంచి కాపాడుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## నామినేటెడ్ పదవుల పందారానికి రంగం సిద్ధం

▸▸ మొదటి పేజీ తరువాయి

కీలకమైన పదవుల ప్రకటన ఉండబోతోంది. ఈ పదవులతో పాటు పార్టీని నమ్ముకుని మొదటి నుంచి పని చేస్తున్న మరో ఇద్దరు.. ముగ్గురు సీనియర్ నాయకులకు తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీల్లో రాష్ట్రస్థాయి పదవులు దక్కనున్నాయి.

# జమ్మలపాలెం వద్ద హైవేపై తరచూ ప్రమాదాలు




### సూచిక బోర్డులు ఉన్న కనిపించకపోవడంతో అదుపుతప్పి ప్రమాదాలు

### వాహనాలు ఢీకొని పాదచారుల గాయాలు

**జలదంకి, మేజర్ న్యూస్ :** మండలంలోని జమ్మలపాలెం వద్ద హైవే ఏర్పాటు చేసినప్పటి నుంచి గ్రామ బస్టాండ్ సమీపంలో తరచూ ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. గతంలో వాహనాలు అతివేగంగా వెళుతూ రోడ్డు దాటుతున్న వ్యక్తులను ఢీకొనడంతో పలు ప్రమాదాలు జరిగి పలువురు గాయపడిన సంద ర్భాలు నెలకొన్నాయి. దీంతో జలదంకి పోలీసులు బస్టాండ్ కి రెండు వైపులా సూచిక బోర్డులతో కూడిన భారీ క్యాడ్లను ఏర్పాట్లు చేశారు. అయితే వాటి వల్ల కొంతమేర మాత్రమే ప్రయోజనం కనిపిస్తుంది. పగలు వేళలు మాత్రం అవి కనిపిస్తున్నంతో ప్రమాదాలు జరగడం లేదు అయితే రాత్రి వేళల్లో అవి వాహన దారులకు కనిపించడం లేదు దీంతో సాయంత్రం ఏడు గంటల అనంతరం వాహనదారులు మితిమీరిన వేగంతో హైవేపై వస్తున్నారు. బారికేడ్లు ఉన్న విషయం కూడా గమనించకుండా వాటిని ఢీకొని ప్రమాదాలు కొని తెచ్చుకుం టున్నారు. అలాగే సాయంత్రం 7:00 నుండి 11 గంటల వరకు రోడ్డుపైన దాటుతున్న పాదాచార్లు కూడా ం వాహనదారులు ఢీకొంటున్నారు. ఇటీవల రోడ్డు దాటుతున్న శెట్టిపల్లి మాలకొండయ్యను,ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అతనికి గాయాలైన సంఘటన జరిగింది. అలాగే 16వ తేదీ సాయంత్రం రాత్రి సమయంలో బారికేడ్లు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనం దారుడు వాటిని ఢీకొని తీవ్ర గాయాలు పాలైన సంఘటన జరిగింది.అలాగే గత కొంతకాలంగా జమ్మలపాలెం బస్టాండ్ సమీపంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి బస్టాండ్ సమీపం లో ప్రమాదాలు జరగకుండా రాత్రి వేళల్లో సూచిక బోర్డుల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు బారికేడ్లు వద్ద వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉంది.